సాక్షి చిత్తూరు
ఆదివారం । 30 । ఏప్రిల్ । 2023



శ్రీవారి దర్శనానికి 12 గంటలు

తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ శనివారం సాధారణంగా ఉంది. శ్రీవారి దర్శనానికి సుమారు 12 గంటల సమయం పడుతోంది.



రైళ్లపై రాళ్లు విసిరితే కేసులు

గూడూరు : రైళ్లపై ఎవరైనా రాళ్లు విసిరితే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని ఆర్‌పీఎఫ్ సీఐ నారాయణ శనివారం హెచ్చరించారు.

	గరిష్టం	కనిష్టం
చిత్తూరు	34	25
తిరుపతి	36	26
తిరుమల	30	21
గూడూరు	36	27
నగరి	35	26

న్యూస్‌రీల్

అభ్యసన సామర్థ్యాల పరిశీలన



మాట్లాడుతున్న డీఈఓ విజయేంద్రరావు

పూతలపట్టు: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలను డీఈఓ విజయేంద్రరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 3, 4, 5వ తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. డీఈఓ మాట్లాడుతూ సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. నాడు–నేడు కింద పాఠశాలలను అత్యద్భుతంగా తీర్చిదిద్దామని తెలిపారు. పదోతరగతి వస్తున్న విద్యార్థులు వేసవి సెలవుల్లో పాఠ్యపుస్తకాలను చదువుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తరల్ నోడల్ అధికారి మోహన్, కో– ఆర్డినేటర్ లోకనాథం, ఎంఈఓ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



శోభాయమానంగా తీర్చిదిద్దిన కల్యాణ వేదికపై దేవదేవేరుల పరిణయోత్సవాన్ని నిర్వహిస్తున్న వేదపండితులు

పెళ్లిసందడి

తిరుమలలో పెళ్లి సందడి నెలకొంది. మూడు రోజుల పాటు నిర్వహించనున్న శ్రీపద్మావతీ పరిణయోత్సవాలను టీటీడీ ఆగమోక్తంగా ప్రారంభించింది. మొదటి రోజు శనివారం నారాయణగిరి ఉద్యానవనంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అష్టలక్ష్మీ దశావతార మండపంలో నిత్యనూతన వధూవరులైన శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామి పూలదండలు మార్చుకోవడం, పూల బంతులాట, నూతన వస్త్ర సమర్పణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేడుకలకు భూలోక వైకుంఠాన్ని తలపించేలా కల్యాణ మండపాన్ని ఫలపుష్పాదులతో చూడముచ్చటగా తీర్చిదిద్దింది. ఉదయం స్వామివారు గజవాహనాన్ని అధిరోహించి ఉభయనాంచారులతో పల్లకీపై ఊరేగుతూ పరిణయోత్సవ మండపానికి వేంచేశారు. కల్యాణం అనంతరం శ్రీదేవి, భూదేవి సమేతుడైన స్వామి వారు బంగారు తిరుచ్చిపై అశేష భక్తజనం మధ్య ఊరేగుతూ ఆలయ ప్రవేశం చేయడంతో మొదటి రోజు కల్యాణ ఘట్టం ముగిసింది.

– తిరుమల



శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్పస్వామివారు



కల్యాణ మండపానికి అమ్మవార్లను తీసుకువస్తున్న అర్చకులు

కుప్పం కాలువ పనులు వేగవంతం

చిత్తూరు కలెక్టరేట్ : కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో ఆయన పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కుప్పం బ్రాంచ్ కెనాల్ పురోగతిపై ఎలాంటి అలసత్వం లేకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. హంద్రీ–నీవా సుజల స్రవంతి ఎస్ఈ రాజగోపాల్ మాట్లాడుతూ కుప్పం కాలువ పనులు 70శాతం పూర్తయినట్లు వెల్లడించారు. పుంగనూరు బ్రాంచ్ కెనాల్ కెపాసిటీని 380 క్యూసెక్కుల నుంచి 1,180 క్యూసెక్కుల కు పెంచేందుకు అవసరమైన భూ సేకరణ, డిజైన్‌లను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సమీక్షలో జేసీ శ్రీనివాసులు, డీఆర్‌ఓ రాజశేఖర్, ఇరిగేషన్ ఎస్ఈ విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

భూసేకరణకు చర్యలు

జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో క్షేత్రస్థాయి అధికారులతో మాట్లాడారు. అలాగే విద్యుత్ సబ్‌స్టేషన్‌లను ఏర్పాటు చేసేందుకు భూములు కేటాయించాలని తహసీల్దార్లకు సూచించారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూమిని సేకరించి ఏపీఐఐసీకి అప్పగించాలన్నారు. ఈ క్రమంలో ఎస్ఈబీ స్టేషన్లకు సైతం భూమి మంజూరు చేయాలని ఏఎస్పీ శ్రీలక్ష్మి కోరారు. నేషనల్ హైవే పీడీ కార్తీక్ మాట్లాడుతూ జిల్లాలో సాగుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనుల వివరాలను తెలిపారు. సమీక్షలో ఆర్‌డీఓలు రేణుక, శివయ్య, సుజన పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ షణ్మోహన్

అవధుల్లేని ఉద్యోగానందం

- 1998 డీఎస్సీ ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం
- ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం

గంగవరం : జిల్లాలో నూతనంగా నియమితులైన 1998 డీఎస్సీ ఉపాధ్యాయులు శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పాతికేళ్ల కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం చేశారు. టీచర్లు మాట్లాడుతూ దశాబ్దాలుగా తమ సమస్యలను ఎన్ని ప్రభుత్వాలు మారినా పట్టించుకోలేదన్నారు. ప్రజాసంకల్ప యాత్రలో ఇచ్చిన హామీకి కట్టుబడి తమకు ఉపాధ్యాయులుగా ఉద్యోగావకాశం కల్పించిన జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నేతలు ప్రహ్లాద, చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, చలపతిరెడ్డితోపాటు ఎంఈఓ చంద్రశేఖర్, ఎంపీడీఓ శివప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. పార్టీ నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్పించిన సువర్ణావకాశాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు చక్కగా పాఠ్యాంశాలు బోధించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏఆర్ కుమార్, పట్టాభిరామయ్య, రోషన్‌ఆలీఖాన్, నాగరాజు, రెడ్డిశేఖర్, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.



ప్రభుత్వానికి సంఘీభావం తెలుపుతున్న ఉపాధ్యాయులు

7వేల మందికి వరసిద్ధుని అన్నప్రసాదం

- రోజూ ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు వితరణ
- ఆలయ కమిటీ ఛైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు

కాణిపాకం(యాదమరి): కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో భక్తులకు ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు నిత్యం 7 వేల మందికి అన్నప్రసాదం అందించేలా చర్యలు తీసుకున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు తెలిపారు. శనివారం ఆలయంలో పాలకమండలి సమావేశం నిర్వహించారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ సామూహిక కల్యాణ మండపంలో నిత్యాన్నదానం ప్రారంభించేందుకు అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే నిత్యాన్నదాన సత్రం మరమ్మతులు నూతన భవన నిర్మాణానికి రూ.3కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు. మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా రూ.50కోట్లతో మహా ప్రాకారం పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బందికి జీతభత్యాలు పెంచేందుకు ఆమోదం తెలిపామన్నారు. గోశాలకు ప్రహరీగోడ తదితర పనులను రూ.34లక్షలతో చేపట్టనున్నట్లు వివరించారు. కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించే టికెట్‌ను రూ.25 నుంచి రూ.40లకు పెంచుతున్నట్లు చెప్పారు. ఆలయ కమిటీ సభ్యుడు గోపి, మిత్రులు భాస్కర్, వీరకుమార్ సహకారంతో రూ.3కోట్లు వెచ్చించి వీఐపీ కాటేజీ నిర్మించేందుకు దేవదాయశాఖకు ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. దళిత సత్రం సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గోవర్ధన్, గోపి, మారుతీశ్వర్ రావు, ప్రతిమ, కొండయ్య, ఎక్స్‌అఫిషియో సభ్యులు సోమశేఖర్ గురుకుల్, ఈఈ వెంకటనారాయణ, ఏఈఓలు ఎస్వీ కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్ రెడ్డి పాల్గొన్నారు.



మాస్టర్ ప్లాన్‌ను పరిశీలిస్తున్న ఆలయ కమిటీ ఛైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు

కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

గంగవరం : మండలంలోని మార్జేపల్లె క్రాస్ వద్ద శనివారం కర్ణాటక మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన రామాంజులు రూ.17వేల విలువైన టెట్రాప్యాకెట్లు తీసుకువస్తుండగా అదుపులోకి తీసుకున్నామన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

KVB Karur Vysya Bank కరూర్ వైశ్యా బ్యాంక్

డివిజనల్ కార్యాలయం, తిరుపతి, డి.నెం.6-8-1250, మొదటి అంతస్తు, ప్రియ టవర్స్, ఎన్జీవోస్ కాలనీ, కె.టి.రోడ్డు, అన్నారావు సర్కిల్ దగ్గర, తిరుపతి - 517501

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (రూలు 8(1)) ప్రకారం జారీచేయబడినది)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొంటూ ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారియగు దిగువ సంతకందారు **ది.30-01-2023 తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేసినారు.**

ఋణగ్రహీత : మెస్సర్స్ శ్రీ సాయి సూర్య గ్రానైట్స్ వారిని సదరు నోటీసు అందుకున్న తేది నుండి 60 రోజులలో నోటీసులో తెలిపిన మొత్తం **రూ.20,21,563.46 (అక్షరాలా ఇరవై లక్షల ఇరవై ఒక్క వేల ఐదు వందల అరవై మూడు రూపాయల నలభై ఆరు పైసలు మాత్రమే)** వడ్డీతో సహా తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.

ఋణగ్రహీత సదరు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8 నిబంధనతో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తులను దిగువ సంతకందారు **ది.28-04-2023 న స్వాధీన పరచుకున్నారని** ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తులతో ఎవ్వరూ ఎట్టి వ్యవహారము జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా **తేది.31.03.2023 నాటికి రూ.20,74,227.46 (అక్షరాలా ఇరవై లక్షల డెబ్బై నాలుగు వేల రెండు వందల ఇరవై ఏడు రూపాయల నలభై ఆరు పైసలు మాత్రమే)** మరియు **తేది.01.04.2023** నుండి వడ్డీతో సహా **ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్** వారికి లోబడి వుంటాయని ముఖ్యంగా ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.

స్థిరాస్తి వివరములు

చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరు మండలం, పెద్దకాలువ రెవెన్యూ గ్రామం, సర్వే నెం. 112/3లో ఉన్న 21780 చ:అ:లు లేదా 2,420 చ:గ:లు లేదా ఎ.0.50 సెంట్ల ఇండస్ట్రియల్ భూమి మరియు భవనము యావత్తు ఆస్తి మెస్సర్స్ **శ్రీ సాయి సూర్య గ్రానైట్స్**, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్నర్ **శ్రీమతి ఐ. హారిత, భర్త : ఐ. విఠలేశ్వర రెడ్డి** గారి పేరున ఉన్నది.

హద్దులు : తూర్పు : పి.డి. మోహన్ రెడ్డి గారు ఉంచుకున్న భూమి, **పడమర :** పి. సుబ్రమణ్యం రెడ్డి మరియు కె.శాంత కుమారి గార్ల భూములు, **ఉత్తరం :** బండిబాట, **దక్షిణం :** పి. రాజేంద్ర రెడ్డి గారి భూమి.

ప్రదేశం : తిరుపతి
తేది : 28.04.2023

సం/-అధీకృత అధికారి
ది కరూర్‌వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

వేర్వేరు చోట్ల రెండు ఇళ్లలో చోరీ

- తాళాలు పగులగొట్టి ప్రవేశించిన దుండగులు
- బంగారు, వెండి ఆభరణాలు, నగదు అపహరణ

పుంగనూరు : పట్టణంలోని రహమత్ నగర్‌లో మస్తానీ అనే మహిళ ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన ఘటన శనివారం వెలుగుచూసింది. వివరాలు.. మస్తానీ తమ బంధువుల పెళ్లికి నాలుగురోజుల క్రితం బెంగళూరు వెళ్లింది. తిరిగి వచ్చేసరికి తలుపు తాళం పగులగొట్టి ఉంది. లోపలికి వెళ్లి చూస్తే బీరువాలో దాచిన 150 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.45వేల నగదు కనిపించలేదు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్ఐ మోహన్‌కుమార్ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. చిత్తూరు నుంచి క్లూస్ టీమ్‌ను రప్పించి ఆధారాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంగవరం : మండలంలోని డ్రైవర్స్ కాలనీలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఓ ఇంటి తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. కాలనీకి చెందిన నౌషాద్ తన కుటుంబంతో బైరెడ్డి పల్లె మండలం కానాల ఇండ్లు గ్రామంలోని అత్తగారింటికి వెళ్లాడు. శనివారం ఉదయం తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. దుండగులు ఇంట్లోని బీరువాలో దాచిన రూ.75వేల విలువైన బంగారు, వెండి ఆభరణాలను అపహరించినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి తెలిపారు.



పుంగనూరు : బీరువాను పగులగొట్టిన దుండగులు

పాత కేసుల్లో నిందితుడి అరెస్ట్



నిందితుడి అరెస్ట్ చూపుతున్న పోలీసులు

చిత్తూరు అర్బన్: ఉమ్మడి జిల్లాలోని పాకాల, సత్యవేడు, మదనపల్లె, పీలేరులో 2010 సంవత్సరం జరిగిన పలు చోరీ కేసుల్లో నిందితుడిని పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఇటీవల నిర్వహించిన నేర సమీక్షలో పెండింగ్ కేసులపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించి పలు కేసుల్లో నిందితుడైన తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం మేకల సింహాచలం (42)ను అదుపులోకి తీసుకున్నారు. ముద్దాయిని ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్ న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచినట్లు చిత్తూరు క్రైమ్ పోలీసులు వెల్లడించారు.



బంగారం :
24 క్యారెట్లు 10 గ్రాములు రూ.61,200
22 క్యారెట్లు ఒక గ్రాము రూ.5,500
వెండి:
హోల్‌సేల్ ధర (కిలో) రూ.76,000
రిటైల్ వెండి గ్రాము రూ.78

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

బంగారుపాళెం: మండలంలోని కేజీ సత్రం వద్ద చెన్నై-బెంగళూరు జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఓ వృద్ధుడు మృతి చెందినట్లు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు. వివరాలు .. కల్లూరుపల్లెకు చెందిన విశ్రాంత సైనికుడు పురుషోత్తం(65) సొంత పని నిమిత్తం కేజీ సత్రం గ్రామానికి ద్విచక్రవాహనంపై వచ్చారు. తిరిగి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా చిత్తూరు నుంచి పలమనేరు వెళుతున్న కారు ఢీకొంది. తీవ్రంగా గాయపడిన వృద్ధుడిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం సీఎంసీకి రెఫర్ చేశారు. అక్కడ చికిత్సపొందుతూ పురుషోత్తం మరణించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆటోమొబైల్ దుకాణానికి నిప్పు

- రూ.23లక్షల ఆస్తి నష్టం

పలమనేరు : పట్టణంలోని ఎంబీటీ రోడ్డు మర్కస్ కాంప్లెక్స్‌లో ఉన్న బిస్మిల్లా ఆటోమొబైల్‌షాపుపై శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు. దీంతో దుకాణంలోని సర్వీసుకు ఇచ్చిన ఐదు ద్విచక్రవాహనాలతోపాటు రూ.20లక్షల విలువైన వస్తువులు, రూ.3లక్షల నగదు కాలిపోయినట్లు బాధితుడు అబ్దుల్ రెహమాన్ తెలిపారు. దుండగులు వచ్చిన కారుకు సైతం మంటలు అంటుకున్నాయని స్థానికులు తెలిపినట్లు వెల్లడించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సీసీ పుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించేందుకు చర్యలు చేపట్టారు.



కాలిపోయిన దుకాణం

లైంగిక వేధింపులపై కేసు

సోమల: మండలంలోని ఆవులపల్లెలో ఓ దివ్యాంగ బాలికను అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి లైంగికంగా వేధిస్తున్నాడు. శనివారం ఈ మేరకు బాధితులు ఫిర్యాదు చేయడంతో నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌చార్జి ఎస్ఐ మారుతి తెలిపారు.

గంజాయి విక్రేత అరెస్ట్

పలమనేరు : పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న యువకుడిని పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సీఐ చంద్రశేఖర్ కథనం మేరకు.. అనకాపల్లె జిల్లా రోలుగుంట మండలం రత్నంపేటకు చెందిన వెంకినాయుడు కుమారుడు మహేష్(23) పట్టణ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద గంజాయితో సంచరిస్తున్నట్లు సమాచారం అందడంతో తహసీల్దార్ కుప్పుస్వామితో కలిసి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని విచారించగా కొన్నాళ్లుగా పలమనేరుకు చెందిన షేక్ సలీం అనే వ్యక్తికి గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిపాడు. అయితే ఈ నెల 4వ తేదీన షేక్ సలీంను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆ కేసులోనూ సలీం తనకు అనకాపల్లె నుంచి ఓ వ్యక్తి గంజాయి సరఫరా చేస్తున్నట్లు వెల్లడించాడని సీఐ తెలిపారు. దాడిలో ఎస్ఐ సుబ్బారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



నిందితుడి అరెస్ట్ చూపుతున్న పోలీసులు

వివాహిత ఆత్మహత్య

తవణంపల్లె : మండలంలోని మిట్టపల్లె వద్ద మామిడి తోటలో శనివారం ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. వివరాలు.. ఐరాల మండలం చెంగనపల్లెకు చెందిన జి.జగన్నాథం భార్య మల్లేశ్వరి(40) ఓ ప్రైవేట్ ఫ్యాక్టరీలో కాంట్రాక్టు కింద కూలి పనులు చేయిస్తోంది. ఈ క్రమంలో కూలీలు సక్రమంగా పనులకు రాకపోవడంతో మనస్తాపం చెందిన మామిడి చెట్టుకు ఉరివేసుకుంది. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే అరగొండ అపోలో ఆస్పత్రికి ఆమెను తరలించారు. అప్పటికే మల్లేశ్వరి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. భర్త జగన్నాథం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు వెల్లడించారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.



మల్లేశ్వరి మృతదేహం

భార్య ఫిర్యాదు మేరకు భర్తపై కేసు

సోమల: మండలంలోని నంజంపేట గ్రామానికి చెందిన షేక్ దిల్షాద్ అనే మహిళ తన భర్త వేధిస్తున్నాడని శనివారం పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి కథనం మేరకు ..అన్నమయ్య జిల్లా చిన్నమండ్యం దర్గా కాలనీకి చెందిన మియాంజాతో దిల్షాద్‌కు వివాహమైంది. అప్పటి నుంచి డబ్బుల కోసం భర్త వేధిస్తున్నాడని దిల్షాద్ ఆవేదన వ్యక్తం చేసింది. తన పేరుతో ఉన్న ఇల్లును కూడా రాసిచ్చేయాలని ఈ నెల 26వ తేదీన దాడికి పాల్పడినట్లు ఆరోపించింది. వేధింపులను తాళలేక భర్తపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మారుతి తెలిపారు.

KVB Karur Vysya Bank కరూర్ వైశ్యా బ్యాంక్

డివిజనల్ కార్యాలయం, తిరుపతి, డి.నెం.6-8-1250, మొదటి అంతస్తు, ప్రియ టవర్స్, ఎన్జీవోస్ కాలనీ, కె.టి.రోడ్డు, అన్నారావు సర్కిల్ దగ్గర, తిరుపతి - 517501

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (రూలు 8(1)) ప్రకారం జారీచేయబడినది)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొంటూ ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారియగు దిగువ సంతకందారు **ది.16-01-2023 తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేసినారు.**

ఋణగ్రహీత : శ్రీ సి. తులసి మునెయ్య వారిని సదరు నోటీసు అందుకున్న తేది నుండి 60 రోజులలో నోటీసులో తెలిపిన మొత్తం **రూ.8,33,026.48 (అక్షరాలా ఎనిమిది లక్షల ముప్పై మూడు వేల ఇరవై ఆరు రూపాయల నలభై ఎనిమిది పైసలు మాత్రమే)** వడ్డీతో సహా తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.

ఋణగ్రహీత సదరు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8 నిబంధనతో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తులను దిగువ సంతకందారు **ది.28-04-2023 న స్వాధీన పరచుకున్నారని** ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తులతో ఎవ్వరూ ఎట్టి వ్యవహారము జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా **రూ.8,08,328.48 (అక్షరాలా ఎనిమిది లక్షల ఎనిమిది వేల మూడు వందల ఇరవై ఎనిమిది రూపాయల నలభై ఎనిమిది పైసలు మాత్రమే)** మరియు వడ్డీతో సహా ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ వారికి లోబడి వుంటాయని ముఖ్యంగా ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.

స్థిరాస్తి వివరములు

ఆంధ్రప్ర, చిత్తూరు జిల్లా, చిత్తూరు, గంగనపల్లి, ఓం శక్తి గుడి దగ్గర, గురుస్వామి నాయుడు కాలనీ, చిత్తూరు రెవెన్యూ గ్రామ నెం.72, సర్వే నెం.147/4 (భాగం)లో ప్లాటు నెం.20 నందు 222.22 చ:గ:ల విస్తీర్ణం గల రెసిడెన్షియల్ భూమి యావత్తు ఆస్తి **శ్రీ లోకనాథం.ఎస్** గారి పేరున ఉన్నది.

హద్దులు : తూర్పు : కామన్ రోడ్, **పడమర :** ప్లాటు నెం.14, **ఉత్తరం :** ప్లాటు నెం.19, **దక్షిణం :** కామన్ రోడ్.

ప్రదేశం : తిరుపతి
తేది : 28.04.2023

సం/-అధీకృత అధికారి
ది కరూర్‌వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, చిత్తూరు జిల్లా

టెండరు ప్రకటన

ఆహార ధాన్యములు మరియు ఇతర నిత్యావసర వస్తువులు రవాణా నిమిత్తం స్టేజ్-2 రవాణా కాంట్రాక్టర్ నియామకము కొరకు

నెం.**PDS.Movt.FG.5(2)/CTR/2023-25** తేది:29.04.2023

ఆహార ధాన్యములు ఇతర నిత్యావసర వస్తువులు, మధ్యాహ్న భోజన పథకము మరియు ఐ.సి.డి.ఎస్. తదితరములు మండల స్థాయి గిడ్డంగుల / ప్యాకింగ్ యూనిట్, బఫర్ గోడౌన్ నుండి చౌక ధరల దుకాణములకు / గ్రామ సచివాలయాలకు / ఎపటికప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేర్కొనబడు ఇతర కొంటర్లకు రవాణా చేయుటకు మరియు డీలర్ వద్ద సరుకులు దింపుటకు గాను, 2023-25 సంవత్సరంనకు (నియామకము తేది నుండి 31.03.2025) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ వారు చిత్తూరు జిల్లాలోని 14 మండల స్టాక్ పాయింట్లకు **1) చిత్తూరు, 2) గంగాధరనెల్లూరు, 3) పూతలపట్టు, 4) బంగారుపాళెం, 5) కార్వేటినగరం, 6) సదుం, 7) నగరి, 8) రొంపిచెర్ల, 9) పల్లిపాళ్యం, 10) పుంగనూరు, 11) పలమనేరు, 12) వి.కోట, 13) శాంతిపురం, 14) కుప్పం,** స్టేజ్-2 రవాణా కాంట్రాక్టరులను నియమించుటకు గాను ఆసక్తిగల అభ్యర్థుల /అసోసియేషన్లు / భాగస్వామ్య సంస్థల నుండి సీల్డు టెండర్లను కోరడమైనది. ధరావత్తు సొమ్ము ఈ క్రింద విధముగా నుండును.

క్రమ సంఖ్య	నెలవారి కేటాయింపు మెట్రిక్ టన్నులలో	టెండరు నందు పాల్గొనుటకు చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము రూ.	టెండరు పొందిన తరువాత చెల్లించవలసిన సెక్యూరిటీ డిపాజిట్ రూ.
1.	Upto 500 Mts	50,000/-	3,25,000/-
2.	501 and 800 Mts	75,000/-	4,00,000/-
3.	800 Mts above	1,00,000/-	6,00,000/-

దిగువనీయబడిన టైం షెడ్యూలు ప్రకారము కార్యాలయ పనివేళల్లో **డిస్ట్రిక్ట్ మేనేజరు, APSCSCL, చిత్తూరు** వారి పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో రూ.7,500/-లు చెల్లించి డిస్ట్రిక్ట్ మేనేజర్ కార్యాలయము, **APSCSCL,** చిత్తూరు నుండి టెండరు డాక్యుమెంట్ వగైరాలతోపాటు టెండరు ఫారాన్ని (బదిలీ చేయబడదు) పొందవచ్చును.

ఒక్కో **MLS** పాయింట్ కొరకు వేర్వేరు టెండర్లను దాఖలు చేయవలెను.

టెండరు అమ్మకం	టెండరు దాఖలుకు ఆఖరి తేది	టెండరు తెరుచు తేది
01.05.2023 నుండి 09.05.2023 సాయంత్రం 05.00 గం.ల వరకు	10.05.2023 మధ్యాహ్నం 1.00 గం. వరకు	10.05.2023 మధ్యాహ్నం 3.00 గం.లు

టెండర్లు జిల్లా జాయింట్ కలెక్టర్, చిత్తూరు వారి సమక్షములో టెండరు కమిటీ ద్వారా తెరువబడును. ఏ కారణం వల్లనైనా టెండర్లు తెరుచు తేది సెలవు దినంగా ప్రకటించబడితే, తదుపరి పని దినమున అదే సమయానికి తెరువబడును. మరింత సమాచారము కొరకు సంప్రదించవలసిన నెంబర్లు. **జిల్లా మేనేజర్: 7702003533, అసిస్టెంట్ మేనేజర్: 9963479171, జిల్లా కార్యాలయము: 7702003565**

సం/- **శ్రీ పి.శ్రీనివాసులు,** ఐ.ఎ.ఎస్.,
జాయింట్ కలెక్టర్ & వైస్‌చైర్మన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చిత్తూరు జిల్లా.